





రెండేళ్లుగా పేగులు బయటే..
- నరకం అనుభవిస్తున్న మహిళ
- పొట్టలో కాటన్ పెట్టి కుట్టు వేసిన ఓ వైద్యుడు
- పేగును కత్తిరించిన మరో వైద్యుడు
- వైద్యుల తప్పిదంతో క్షీణించిన ఆరోగ్యం 6



కొత్త రేషన్ కార్డుల జారీ ఎప్పుడో?

- ప్రజాపాలనలో దరఖాస్తులు
- కార్డుల ఊసెత్తని ప్రభుత్వం
- ప్రభుత్వ గ్యారంటీ పథకాలను కోల్పోతున్న ప్రజలు

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా కూడా రేషన్ కార్డుల ఊసెత్తక పోవడంతో అర్హులైన వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాలను రేషన్ కార్డు ఉన్నవారికే ఇస్తామని చెప్పడంతో కార్డులు లేని వాళ్లు ఆ పథకాలను అందుకోలేక పోతున్నారు. గత డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించిన ప్రజాపాలన గ్రామ, పట్టణ వార్డు సభల్లో గృహజ్యోతి, మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు గానూ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ పథకాలన్నింటినీ రేషన్ కార్డులు కలిగి ఉన్న వారికే అమలు చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. రేషన్ కార్డులు లేని వాళ్లు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవడంతో పాటు రేషన్ కార్డు కోసం కూడా గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసిన ప్రభుత్వం రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్ చేయకపోవడం గమనార్హం. ఆ దరఖాస్తులన్నీ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లోనే ఉన్నాయి. అసలు రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు ఎన్ని అనేది తెలియడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఐదు వేలకు పైగా దరఖాస్తులు వచ్చి ఉంటాయని అంచనా. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు వాటి గురించి ఏ నిర్ణయం తీసుకోవడం లేదు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఐదు లక్షల నుంచి 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించారు. ఈ నెలలో 200 యూనిట్ల విద్యుత్ వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చారు. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. ఇందులో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు నెలకు 2,500 రూపాయలు ఖాతాల్లో జమ చేసే పథకం, 10 లక్షల ఉచిత వైద్యానికి, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి తప్పనిసరిగా రేషన్ కార్డు ఉండాలనే నిబంధన విధించారు. కార్డులు లేక చాలా మంది ఉచిత విద్యుత్ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ సేవలను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.

● అర్హుల్లో ఆందోళన..

ప్రస్తుతం జిల్లాలో 2,07,231 ఆహార భద్రతా కార్డులు, 12,290 అంత్యోదయ అన్న యోజన కార్డులు, 156 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి గద్దెనెక్కిన తర్వాత ఆన్‌లైన్ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ, ఐదేళ్లలో ఒకేసారి 2022 సెప్టెంబరు, అక్టోబర్ నెలలో ఒకసారి మాత్రమే రేషన్ కార్డులను జారీ చేశారు. ఆ తర్వాత కొత్త కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొత్త కార్డులపై ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆ కార్డుల గురించి ప్రభుత్వం ఏమి మాట్లాడకపోవడంతో అర్హులైన వారు ఆందోళన చెందుతున్నారు. కనీసం పెళ్లిళ్లు అయిన వాళ్లు కొత్తగా రేషన్ కార్డులను పొందేందుకు గానీ, తమ పేర్లను మార్చుకునేందుకు కూడా అవకాశం కల్పించకపోవడం గమనార్హం. చేర్పులు, మార్పులకు కూడా అవకాశం ఇవ్వడం లేదు. కార్డులోని సభ్యుల్లో ఎవరైనా మరణిస్తే వారి పేర్లను గ్రామకార్యదర్శులు ఇచ్చే నివేదికల ఆధారంగా తొలగిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీ పథకాల ద్వారా తమకు వర్తింపజేసేందుకు వెంటనే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లు కోరుతున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె అరుణశ్రీ, శ్యామ్‌ప్రసాద్‌లాల్‌తో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యం ఇచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన తోట సంతోష్ తాను దివ్యాంగుడినని తనకు సదరం సర్టిఫికెట్ వచ్చినప్పటికీ పెన్షన్ రావడంలేదని దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం జ్యోతినగర్‌కు చెందిన నూతి రామస్వామి తన కుమారుడు ఆస్తి పంపకం చేయమని ఇంటికి వచ్చి చిత్రహింసలకు గురిచేస్తున్నారని, తనకు, తన భార్యకు రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టరేట్‌లో విధులకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, సకాలంలో కార్యాలయ విధులకు హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయ పనివేళల్లో జిల్లా అధికారులు క్షేత్రస్థాయి సందర్శనకు వెళ్లే పక్షంలో కార్యాలయంలో బాధ్యతగల మరో అధికారి అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో కార్యాలయ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో సీహెచ్ మధుమోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రైతులు దిగులు పడొద్దు: మంత్రి శ్రీధర్‌బాబు

కమాన్‌పూర్, మార్చి 11: రైతులు దిగాలు చెందాల్సిన అవసరం లేదని సాగునీరు పూర్తిస్థాయిలో అందిస్తామని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు మంత్రిని కలిసి 83 కిల్లా నుంచి ఎల్ 31కు సాగునీరు విడుదల చేయాలని కోరారు. దీంతో అప్పటికప్పుడు ఫోన్ ద్వారా సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆదేశించారు. మంథని నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే జూలపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి ఆలయం వరకు రోడ్డును వెడల్పు చేయాలని, జూలపల్లి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఫైనాల రాజు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడుపుతామన్నారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన ఆర్జీ- 3 ద్వారా జూలపల్లి గ్రామానికి సింగరేణి నిధులు విడుదలయ్యేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భూస తిరుపతి, మారబోయిన ముత్యాల భాస్కర్‌రెడ్డి, బొజ్జ సతీష్, మాతంగి సదానందం, ఇరురాళ్ల కుమార్, చిక్కుల శ్రీనివాస్, కొమ్ము గోపాల్, మిడిదొడ్డి విజయసాగర్, ఎలబోయిన తిరుపతి, ఎలబోయిన రాములు, తాజుద్దీన్, కటికిరెడ్డి తిరుపతి తదితరులు ఉన్నారు.

రైతు రుణాల రెన్యూవల్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ



రుణ ప్రణాళిక పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అరుణశ్రీ, బ్యాంకు అధికారులు

పెద్దపల్లి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని రైతులు తమ రుణాలను రెన్యూవల్ చేసుకునేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంప్రదింపుల, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,854 కోట్ల రూపాయల పంట రుణ లక్ష్యానికి డిసెంబరు చివరి నాటికి 833 కోట్లు, 330 కోట్ల రూపాయల వ్యవసాయ టర్మ్ రుణాలకు గాను 491 కోట్ల రుణాలు అందించామని అధికారులు తెలిపారు. పంట రుణాల లక్ష్య సాధనలో 44.92 శాతం మాత్రమే ఉండటంపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ అంశం కారణంగా రైతుల్లో రుణాల రెన్యువల్‌పై అపోహలు తొలగించాలని, క్లస్టర్ వారీగా రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ ఇన్‌ఫ్రా కింద ప్రస్తుత సంవత్సరం దాదాపు 50 కోట్ల రుణాలు మంజూరు చేయాల్సి ఉండగా ఆరు కోట్ల 17 లక్షల రూపాయలు మాత్రమే మంజూరు చేసి, 12 శాతం లక్ష్యం చేరుకోవడంపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నాటికి 8,823 స్వశక్తి సంఘాలకు 389 కోట్ల 70 లక్షలు, మెప్మా కింద 341 సంఘాలకు 35 కోట్ల 69 లక్షల బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాల మేరకు మహిళా సంఘాలకు రుణాలు అందించే విధంగా సంబంధిత అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకునే రుణాలతో ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు ప్రణాళికలు రూపొందించాలని, మహిళా సంఘానికి అందించే రుణాలతో వారు ఏం చేస్తున్నారనే అంశంపై 15 రోజుల్లో నివేదిక అందించాలన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి స్వానిధి కింద రెండోసారి ఎనిమిది వేల 38 మందికి పంపిణీ చేశామని, ఆర్‌పీలు, బ్యాంకర్లు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పీఎం స్వానిధి రెండో విడత కింద తిరిగి చెల్లించిన వారికి మూడో విడత రుణాలు మంజూరు అయ్యేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల కింద యువతకు రుణాలు అందించాలని, యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని, పథకాలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు. కుల వృత్తులు, చేతి వృత్తుల వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తూ ఉపాధి కల్పించే దిశగా యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించిందని, దీనికోసం వచ్చే ఐదు సంవత్సరాల కాలానికి 13 వేల కోట్లు నిధులను కేటాయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పీఎం విశ్వకర్మ పథకంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3,147 దరఖాస్తులు పీఎం విశ్వకర్మ పథకానికి వచ్చాయని, నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారందరికీ పథకం అమలు అయ్యేవిధంగా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం 2024-25కు సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సీహెచ్ వెంకటేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, వివిధ బ్యాంకు మేనేజర్లు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి

సుల్తానాబాద్, మార్చి 11: ఎమ్మెల్యే విజయరమణారావు సహకారంతో, పాలకవర్గ సభ్యుల మద్దతుతో సుల్తానాబాద్ పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 2024-2025 సంవత్సరానికి గాను మున్సిపల్ ఆదాయం వ్యయాలకు సంబంధించిన వివరాలను సమర్పించారు. వాటికి సంబంధించిన తీర్మానాలు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. కౌన్సిలర్ల సహకారంతో పట్టణ అభివృద్ధికి నిధులు సమకూర్చుకుంటామన్నారు. పట్టణ ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, గట్టేపల్లి మానేరు నుంచి నిరంతర నీటి సరఫరా కోసం చర్యలు తీసుకుంటామన్నారు. వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు చేపడతామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత క్రిష్ణ, కమిషనర్ వేణుగోపాల్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జీ-3లో పీఎంఈ సెంటర్ ప్రారంభం

రామగిరి, మార్చి 11: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని సెంటినరీకాలనీలో పీఎంఈ సెంటర్‌ను ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు సోమవారం ప్రారంభించారు. పీఎంఈ పరీక్షల కోసం గతంలో 8వ కాలనీకి వెళ్ళాల్సి ఉండగా కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సెంటినరీ కాలనీ డిస్పెన్సరీలో ఎంఎమ్ఈ సేవాలను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై పీఎంఈ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సుమారు ఐదు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన బ్లడ్‌సెల్ కౌంటర్, ఈసీజీ, సెంట్రిఫ్యూజ్, స్పైరోమీటర్, డిజిటల్ బీపీ పరికరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు, వైద్యుడు ఆర్. కిరణ్‌రాజ్‌కుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్ వెంకటరమణ, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

ధర్మారం,మార్చి11: మండలంలోని నర్సింగాపూర్ గ్రామశివారులో గల ప్రభుత్వ భూములను అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ సోమవారం పరిశీలించారు. గ్రామ శివారులో గల 215, 273, 284 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న పంటలను ఆయన పరిశీలించారు. భూఆక్రమణకు సంబంధించి సమగ్ర నివేదికను నివేదించాలని ఆయన తహసీల్దార్ రజితను ఆదేశించారు.

చెరువులో మునిగి పశువుల కాపరి మృతి





రాయమల్లు మృతదేహం, చెరువు నుంచి మృతదేహాన్ని తీసుకొస్తున్న స్థానికులు

పెద్దపల్లి రూరల్, మార్చి 11: మండలంలోని రాగినేడులో రెవెల్లి రాయమల్లు (45) అనే పశువుల కాపరి చెరువులో మునిగి సోమవారం మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలకుర్తి మండలం కొత్తపల్లికి బతుకుదెరువు కోసం వచ్చిన రెవెల్లి రాయమల్లు పశువులు కాచేందుకు ఓ గేదెల ఫాంకు కుటుంబంతో సహ వచ్చి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సోమవారం రాయమల్లు, మరోకాపరి మానుపటి రాజయ్య పశువులను మేతకు తీసుకెళ్లారు. పశువులు ఒకేసారి రాగినేడిలోని చెరువులోకి వెళ్లాయి. గమనించిన కాపరి రాయమల్లు గేదెలను అడ్డుకోవడానికి చెరువులోకి దిగగా నీట మునిగి ఊపిరాడక పోవడంతో మృతిచెందాడని ప్రత్యక్ష సాక్షి రాజయ్య, కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటన స్థలానికి పెద్దపల్లి ఎస్ఐ 2 మల్లేష్ చేరుకోని పరిశీలించారు. మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి పోలీసులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

గృహజ్యోతి పథకాన్ని అర్హులు వినియోగించుకోవాలి



వినియోగదారులకు జీరో బిల్లు ఇస్తున్న ఎస్ఈ సుదర్శనం (ఫైల్)

పెద్దపల్లి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రజలందరూ గృహజ్యోతి పథకాన్ని వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాపాలన కార్యక్రమంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలకు ప్రస్తుతం 200 యూనిట్ల వరకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకం గృహ జ్యోతి అమలవుతుందని, అర్హత కలిగిన మిగిలిన తెల్ల రేషన్ కార్డుదారులు సైతం ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయంలో గానీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్ కార్యాలయంలో తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ సర్వీస్ నంబర్ నమోదు చేసుకొని గృహ జ్యోతి సబ్సిడీ పొందాలని అన్నారు. ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్పొరేషన్ కార్యాలయంలో తమ తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంటు సర్వీస్ నంబర్ నమోదు చేస్తే ఫోన్ నంబర్‌కు ఓటీపీ వస్తుందని, సదరు ఓటీపీ కొట్టినట్లయితే, ప్రస్తుతం ఇచ్చిన విద్యుత్ బిల్లు కూడా జీరో బిల్లుగా మారుతుందన్నారు. సమీపంలోని ఎలక్ట్రిసిటీ రెవెన్యూ ఆఫీసర్ లేదా సెక్షన్ ఏఈని సంప్రదించి జీరో బిల్లు పొందవచ్చని అన్నారు. తెల్లరేషన్ కార్డు ఉండి మామూలు బిల్లు వచ్చిన వారు తప్పకుండా ఎంపీడీవో, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించి జీరో బిల్ తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి వచ్చే గృహ జ్యోతి సబ్సిడీని ప్రతి ఒక్క అర్హులు వినియోగించుకోవాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించని వారు వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్‌కు కుల ధ్రువీకరణ పత్రం సమర్పించి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పొందాలని, సర్వీస్ బిల్ స్టాప్ అయినట్లయితే ఎంత డబ్బులు కట్టాలో చూసుకుని దానిలో కొంత భాగం చెల్లిస్తే వారి సంబంధీకులు కొడుకులు, కూతుళ్లకు కొత్త సర్వీసులు ఇస్తామని తెలిపారు. ఏ వినియోగదారుడు కూడా మీటర్ లేకుండా ఉండవద్దని అందరూ మీటర్లకు మీ సేవలో నమోదు చేసుకుంటే కొత్త కనెక్షన్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయ బావులకు కూడా కరెంట్ కనెక్షన్లు త్వరగా ఇస్తామని ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న వినియోగదారుల కన్నా అదనంగా లోడు వేసే వారు వెంటనే డబ్బులు చెల్లించితే వారికి సర్వీస్ నంబర్లు ఇస్తామని, అవసరమైన అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు వారి ట్రాన్స్‌ఫార్మర్‌పై అదనపు లోడు వేసే వారిని అడ్డుకోవాలన్నారు. పెద్దపల్లి జిల్లాలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేవని అందరికీ నాణ్యమైన విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నంటే సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్‌కు తెలియజేయాలని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
అలంకార్ (ప్రతాప్) - లంగర్ హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట తాక్నూరి 70 - ఇసిఐఎల్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్

NAVODAYA PICTURES 9505093322, 9848028739

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం - ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

SRI VIJAYA FILMS

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES 9885291789

క్రేన్ డబ్బా తెగి వ్యవసాయ కూలీ మృతి


రెడ్డి కుమారస్వామి మృతదేహం

భీమదేవరపల్లి, మార్చి 11: ప్రమాదవశాత్తు క్రేన్ డబ్బా తెగి ఓ వ్యవ సాయ రైతు కూలీ మృతి చెందా డు. భీమదేవరపల్లి మండ లం ముల్కనూర్ గ్రామం లో మారుపాక రాజమౌళి అనే రైతు వ్యవసాయ బావిలో రెడ్డి కుమారస్వామి (53) అనే రైతు పూడిక తీస్తున్నారు. క్రేన్ డబ్బాలో సోమవారం ఉదయం ఇద్దరు కూలీలు బావిలోకి దిగారు. రెడ్డి కుమారస్వామి కూడా బావిలోకి దిగేందుకు క్రేన్ డబ్బాలో బావిలోకి వెళ్త న్నాడు. క్రేన్ డబ్బా ప్రమాదవశాత్తు బావిలో పడి రెడ్డి కుమారస్వామి అక్క డికక్కడే మృతి చెందాడు. కుమారస్వామి భార్య రమాదేవి కళ్ల ముందే భర్త చనిపోవడంతో కన్నీరుమున్నీరుగా విలపించింది. శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి కుమారస్వామి ఐదేళ్ల క్రితం తన అత్తగా రి ఊరు అయిన ముల్కనూర్‌కు జీవనోపాధికి వెళ్లాడు. అత్తగారి భూమితో పాటు మరొకరి వ్యవసాయ భూమి కౌలు తీసుకొని ఇతర కూలి పనులు చేసుకుంటూ కుమారస్వామి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతుడికి భార్య రమాదేవితో పాటు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

పశువుల అపహరణ : పోలీసులకు ఫిర్యాదు

తిమ్మాపూర్, మార్చి11: మండలంలోని మహాత్మానగర్‌లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పలు చోట్ల ఐదు పశువులను(ఆవులను) దొంగలించుకు వెళ్లారు. శ్రీ తాపాల నృసింహస్వామి దేవాలయములోని అర్చకులలైన వేంకటాద్రి స్వామి తను పెంచుకుంటున్న రెండు ఆవులను, స్థానికులు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డికి చెందిన ఒక ఆవు, ఎడ్ల లక్ష్మారెడ్డికి చెందిన ఒక ఆవు మొత్తం నాలుగు పశువులను ఇండ్ల సమీపంలో కట్టేసి ఉండగా ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ స్వామి, ఎల్ఎండి ఎస్సై చేరాలు తెలిపారు.

● వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి వద్ద మానేరు వాగు నుంచి ప్రభుత్వం నుంచి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు టాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
ఈశ్వర్ 70 - అత్తాపూర్ | సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | వైజయంతి 70ఎంఎం - నాచారం
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ | అలంకార్ 70 - లంగర్‌హౌస్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | సంగీత 70 - ఆర్.సి.పురం | సాయిరంగ 70 - మియాపూర్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట | శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్
తాక్నూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | శ్రీదేవి 70 - చిలకలగూడ
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ | గణేష్ 70 ఎంఎం - శంషాబాద్

BHUVANESHWARI PICTURES

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



DISTRIBUTION BY PVR INOX PICTURES

ఏపీలో చంద్రబాబుపై మరో కేసు


» అసైన్డ్ భూముల కేసులో ఏ-40గా చేర్చిన సీఐడీ

విజయవాడ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అధినేత చంద్రబాబుపై రాష్ట్ర ప్రభుత్వం మరో కేసు నమోదు చేసింది. ఇప్పటి వరకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఫైబర్‌గ్రిడ్ కేసుల్లో నిందితుడిగా చేర్చిన సీఐడీ.. తాజాగా అసైన్డ్ భూముల కేసు ఎఫ్ఐఆర్‌లోనే గాక చార్జిషీటులోనూ నిందితుడి(ఏ-40)గా పేర్కొంది. రాజధాని అమరావతిలో వెలగపూడి, ఉద్దండరాయునిపాలెం, మందడం, రాయపూడి గ్రామాల్లో ఉన్న అసైన్డ్ భూములను బినామీ పేర్లతో కొనుగోలు చేశారని వరప్రసాదరావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై మాజీ మంత్రి పి.నారాయణ, ఆయన కుటుంబ సభ్యులపై సీఐడీ గతంలో కేసులు (క్రైం నంబర్ 14/2020, 15/2020) నమోదు చేసింది. ఈ ఎఫ్ఐఆర్‌లలో ఎక్కడా చంద్రబాబు పేరు లేదు. ఇప్పుడు 14/2020 కేసులో ఆయనతో పాటు 22 మందిని నిందితులుగా పేర్కొంటూ విజయవాడ ఏసీబీ కోర్టులో సోమవారం చార్జిషీటు, మెమో దాఖలు చేసింది. వీరిలో నారాయణ బంధువు పి.సుబ్రహ్మణ్యాన్ని ఏ-41గా చేర్చింది. వీరందరిపై ఐపీసీ 120బీ, 420, 506 రెడ్‌విత్ 120బీ సెక్షన్లు, అసైన్డ్ భూముల బదిలీ నిషేధం చట్టంలోని సెక్షన్ 7, ఎస్సీ, ఎస్టీ చట్టంలోని 3(1)(జీ), (2)(వీఏ) సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 2 కేసులకు సంబంధించి ఒకటే చార్జిషీటును కోర్టుకు సమర్పించారు. కాగా, యువగళం ముగింపు సభలో లోకేశ్ చేసిన రెడ్‌బుక్ వ్యాఖ్యలపై సీఐడీ వేసిన పిటిషన్‌పై విచారణ 21వ తేదీకి వాయిదా వేసింది. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలుకు ఆయన తరఫు న్యాయవాది లక్ష్మీనారాయణ సమయం కోరారు. ఈ కేసుకు సంబంధించిన పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దీంతో న్యాయాధికారి హిమబిందు విచారణను 21వ తేదీకి వాయిదా వేశారు.

నేటి నుంచే రంజాన్

(మొదటి పేజీ తరువాయి)

ముస్లింలు భావిస్తారు. అలాగే ఎంతో శుభప్రదమైన ఈ నెలలో నరకలోక ద్వారాలు మూసుకుని, స్వర్గలోకపు ద్వారాలు తెరుచుకుంటాయని వారు నమ్ముతారు. దేవునిపై విశ్వాసాన్ని, భయభక్తులను, భక్తిశ్రద్ధలను తెలుపుకునేందుకు ముస్లింలు రోజా (ఉపవాస దీక్షలు) పాటిస్తారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తూ ఐదుపూటలా నమాజు, ఇషా తరువాత తరావీహ్ (ప్రత్యేక ప్రార్థనలే)తో పాటు అర్ధరాత్రి పూట తహజ్జుద్ నమాజ్ పేరుతో ఏకాంత ఆరాధనలో లీనమవుతుంటారు. చివరి పది రోజులలో ఎతేకాఫ్ పాటిస్తారు. అలాగే ధనవంతుడైన ప్రతి ముస్లిం దాన ధర్మాలకు అధిక ప్రాధాన్యమిస్తారు. తమ ఆస్తిలో రెండున్నర శాతం తీసి పేదలకు పంచిపెడతారు. నెల రోజుల అనంతరం నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలను ముగించి రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్)ను జరుపుకుంటారు. మరోవైపు రంజాన్ నెలవంక దర్శనంతో సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని పాతబస్తీలో మటన్, చికెన్ షాపులు, కూరగాయల మార్కెట్‌లు, కిరాణా షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.



ముస్లింలకు సీఎం రంజాన్ శుభాకాంక్షలు

నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా ముస్లింలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణనిస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో జరుపుకోవాలని, ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. ముస్లింల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించి, వారి అభ్యున్నతికి తోడ్పడే కార్యక్రమాలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ఆనాడు కేసీఆర్ పేషీలో

ఒక్క దళితుడున్నారా?

చిన్న సంఘటనపై బీఆర్ఎస్ విష ప్రచారం.. ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్, బీర్ల అయిలయ్య

హైదరాబాద్/న్యూఢిల్లీ/జగిత్యాల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన పేషీలో ఒక్క దళితుడైనా ఉన్నారా అంటూ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో జరిగిన చిన్న సంఘటనను చూపి ఏదో అయినట్లు బీఆర్ఎస్ సోషల్ మీడియా తప్పుడు చేస్తోందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు.. తెలంగాణ తొలి సీఎంగా దళితుడిని చేస్తానన్న కేసీఆర్.. చేశాడా అని ప్రశ్నించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆయన ఎలా అవమానించిందీ ప్రజలే చూశారన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు దళిత మంత్రులు ఎన్నిసార్లు కలవగలిగారని ప్రశ్నించారు. యాదగిరిగుట్టలో పూర్వమున్న వసతులనూ సీఎం రేవంత్ కల్పిస్తున్నారని.. గుట్టలో నిద్రచేసే వెసులుబాటు, కొబ్బరికాయలు కొట్టేందుకు ఏర్పాట్లు చేశారని విప్ అయిలయ్య అన్నారు. కాంగ్రెస్‌కు క్రెడిట్ దక్కుతుందని చెప్పి.. డిప్యూటీ సీఎం భట్టికి అవమానం జరిగిందంటూ బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తుందని దుయ్యబట్టారు. భట్టి కూర్చున్న కుర్చీ చిన్నగా ఉన్నందు వల్ల అలా కనిపిస్తోందని వివరణ ఇచ్చారు. మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చిన కేటీఆర్‌కు.. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని కాంగ్రెస్ ఎంపీ అనిల్‌కుమార్ అన్నారు. సీఎంను గురించి ఆయన పిచ్చిమాటలు మాట్లాడితే ఎర్రగడ్డ మెంటల్ ఆస్పత్రిలో చేర్చడం ఖాయమని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి అనవసర వ్యాఖ్యలు చేస్తే హైదరాబాద్‌లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల్లో సీఎం రేవంత్‌కు ఉన్న ఆదరణ చూసి కేటీఆర్ ఓర్చుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. 'బిడ్డా కేటీఆర్..! మా సీఎం రేవంత్‌పైన మాట్లాడే స్థాయి నీకుందా? నీ భాష మార్చుకోక పోతే బట్టలు ఊడదీసి ఉరికిస్తం.. నువ్వు మొగోనివైతే లోక్‌సభ ఎన్నికల్లో సిరిసిల్లలో మెజారిటీ తెచ్చి చూపించు!'అని సవాల్ విసిరారు. రేవంత్ పట్ల కేటీఆర్ మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందంటూ టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. కేసీఆర్ ఎక్కడ రాజకీయాలు మొదలుపెట్టి ఎక్కడ మంత్రి, డిప్యూటీస్పీకర్ అయ్యారో కేటీఆర్ చెప్పాలన్నారు. కేటీఆర్ ఇలాగే మాట్లాడితే తెలంగాణ ప్రజలు.. బీఆర్ఎస్‌కు ఉన్న ప్రతిపక్ష హోదా లేకుండా చేసి బయటకు పంపుతారన్నారు.



జగిత్యాల మునిసిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతికి కాంగ్రెస్ కండువా కప్పుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

రెండ్రోజుల్లో గొల్లకురమల కార్పొరేషన్

గొల్ల, కురమల కార్పొరేషన్‌ను మరో రెండ్రోజుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఏర్పాటుతో గొల్ల, కురుమలకు లబ్ధి చేకూర్చుతుందన్నారు. గొల్ల కురమలకు బీఆర్ఎస్ పదేళ్ల పాటు అన్యాయం చేసిందని మండిపడ్డారు. గొల్ల కురుమలకు 4 అసెంబ్లీ సీట్లు కేటాయించి.. అధికారంలోకి రాగానే కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్ నిలబెట్టుకుంటున్నారని వెల్లడించారు.

మోదీకి చిత్తశుద్ధి లేదు:వీహెచ్

ఓబీసీ ప్రధాని అని చెప్పుకొనే నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి బీసీలకు ఏం చెప్తారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు ప్రశ్నించారు. కులగణన చేస్తామని ప్రకటించడానికి వస్తున్నారా? అని నిలదీశారు. ఓట్ల కోసం అయోధ్య రామమందిరం, కాశీ గురించి మాట్లాడడమే తప్ప బీసీల అభివృద్ధి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో వీహెచ్ మాట్లాడుతూ.. కులగణన కోసం మోదీని ఓబీసీ ఎంపీల బృందం ఆధ్వర్యంలో నాలుగు సార్లు కలిసినప్పటికీ హామీ ఇవ్వలేదన్నారు. కాగా, జగిత్యాలలో ఇటీవల జరిగిన మునిసిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ రెబల్‌గా పోటీ చేసి విజయం సాధించిన అడువాల జ్యోతి లక్ష్మణ్ కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం జగిత్యాలలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

22 ఎకరాల నిషేధిత జాబితా భూమి..

ఎంపీ సంతోష్‌కు పట్టా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. "సంతోష్ అనే బీఆర్ఎస్ ఎంపీ, వారి కుటుంబానికి చెందినవారి పేరుమీద కూడా భూములున్నాయి. అప్పటివరకు 22(ఎ) కింద నిషేధిత జాబితాలో ఉన్న భూమి వారి పేరిట పట్టా అయింది. ఆ గ్రామంలో అందరి భూములూ నిషేధిత జాబితాలో ఉంటాయి. కానీ, ఆయనకు మాత్రం ఆ 22 ఎకరాలు పట్టా అయిపోయింది" అని కోదండరెడ్డి అన్నారు. ఎంపీ సంతోష్ భార్య, ఓ ఎమ్మెల్సీ, ఇద్దరు ఆ పార్టీ నేతలు కలిసి ఒకే గ్రామంలో నిషేధిత జాబితాలో ఉన్న 22 ఎకరాలను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఈ నలుగురికి చెందిన ఒక కంపెనీ పేరుతో ఈ భూముల్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను ఎలా పట్టాలుగా మార్చుకున్నారనేందుకు ఇది ఒక్క ఉదాహరణ మాత్రమేనన్నారు. ఇలాంటి రిజిస్ట్రేషన్లపై తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. మరోవైపు వివాదరహితంగా ఉన్న 23 లక్షల ఎకరాలను వివాదాస్పద భూముల కేటగిరీ(బీ)లో చేర్చారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ జరగనన్ని భూ కుంభకోణాలు ఇక్కడ గత ప్రభుత్వ హయాంలో జరిగాయని ధ్వజమెత్తారు. ఎవరినీ సంప్రదించకుండా గతంలో దివాళా తీసిన విదేశీ ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు అప్పగించారని కోదండరెడ్డి తెలిపారు. ఆ తర్వాత ఇదే కంపెనీ టెరాసీస్, క్వాంటెల్లాగా పేర్లు మార్చుకుందని వివరించారు. ఈ మూడు కంపెనీలు రాష్ట్రానికి చెందిన రామలింగరాజు కుటుంబీకుడు శ్రీగారి శ్రీధర్‌రాజు పేరిట ఉన్నాయని తెలిపారు. రామలింగరాజు కుటుంబానికి కేటీఆర్‌తో అవినాభావ సంబంధం ఉందన్నారు. ధరణి పేరుతో కేసీఆర్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఆ శాఖ మంత్రిగా కూడా ఉన్న గత సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ దీనికి ప్రధాన కారణమని కోదండరెడ్డి ఆరోపించారు. కేటీఆర్ తన కార్యాలయంలో ధరణికి సంబంధించి ప్రత్యేకంగా ఒక వ్యవస్థనే పెట్టుకున్నారని తెలిపారు.

17 వరకు స్పెషల్ డ్రైవ్..

ధరణి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రారంభించిన స్పెషల్ డ్రైవ్‌ను మరో వారం రోజులపాటు పొడిగించారు. దరఖాస్తులు భారీగా వస్తున్నందున దీనిని ఈ నెల 17 వరకు పొడిగిస్తున్నట్లు పేర్కొంటూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు 2.45 లక్షల ధరణి దరఖాస్తులు పరిష్కారం దిశగా ఉన్నాయని తెలిపింది.

ప్రణీత్‌రావు ఎక్కడ?

» సిరిసిల్లలో పంజాగుట్ట పోలీసుల గాలింపు
» అదుపులోకి తీసుకున్నట్లుగానూ ప్రచారం?
» పథకం ప్రకారమే ట్యాపింగ్.. డేటా మాయం
» హార్డ్ డిస్కుల ధ్వంసం కేసులో కీలక ఆధారాలు
» గత ప్రభుత్వ పెద్దల అండతో ఎస్ఐబీలో హవా
» ప్రతిఫలంగానే అడ్డదారిలో ఆయనకు పదోన్నతి?
» ప్రణీత్‌కు సహకరించిన అధికారుల్లో గుబులు

హైదరాబాద్ సిటీ, సిరిసిల్ల క్రైం, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సస్పెండైన డీఎస్పీ ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావు ఎక్కడ ఉన్నారనేది తెలియడం లేదు. ఫోన్‌లు స్విచ్ఛాఫ్ ఉండడంతో పాటు, అజ్ఞాతంలోకి వెళ్లినట్లు అనుమానిస్తూ ఆయనను పట్టుకునేందుకు హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సోమవారం వీరు సిరిసిల్ల వచ్చి స్థానిక శ్రీనగర్ కాలనీలో ప్రణీత్ అద్దెకు ఉంటున్న ఇంటి వద్ద రాత్రి వరకు పహారా కాసినట్లు తెలిసింది. ఓ దశలో అదుపులోకి తీసుకున్నారని, రహస్య ప్రాంతంలో విచారిస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఏ సమయంలోనైనా హైదరాబాద్ తరలించే అవకాశం ఉందని ఊహాగానాలు వచ్చాయి. అయితే, ప్రణీత్ విషయం తమకు తెలియదని, పంజాగుట్ట పోలీసులకే సమాచారం ఉంటుందని సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పంజాగుట్ట పోలీసులు సైతం ప్రణీత్ ఇంకా దొరకలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) డీఎస్పీగా పనిచేస్తున్న ప్రణీత్ ఫిబ్రవరి 20న బదిలీపై సిరిసిల్ల డీసీఆర్బీలో చేరారు. రిపోర్టు చేసిన వెంటనే హైదరాబాద్ వెళ్లిపోయినట్లు తెలిసింది. ట్యాపింగ్ ఆరోపణలతో ఈ నెల 5న సస్పెండయ్యారు. కాగా, ఎస్ఐబీ కార్యాలయంలో.. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుసటి రోజు ప్రతిపక్ష నాయకుల ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించిన హార్డ్ డిస్కులను ప్రణీత్ ధ్వంసం చేశారని ఆదివారం అదనపు ఎస్పీ రమేష్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ప్రణీత్‌తో పాటు, మరికొందరిపై పంజాగుట్ట స్టేషన్‌లో ఐపీసీ 409, 427, 201, 120(బి), సెక్షన్(3) ఆఫ్ పీడీపీపీ యాక్ట్, 65, 66, 70 ఆఫ్ ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయి.

పథకం ప్రకారం ఎస్ఐబీకి.. 'అద్భుత పనితీరు'తో డీఎస్పీ

గత ప్రభుత్వంలోని పెద్దలతో దగ్గరి బంధుత్వం ఉండడం, వారి అండతో ప్రణీత్ పథకం ప్రకారం ఎస్ఐబీకి వెళ్లి చక్రంతిప్పినట్లు పోలీసులు కీలక సమాచారం సేకరించారు. 2007 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఆయన 2018లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. అనంతరం ఎస్ఐబీకి మార్చగా ఆ విభాగం ఉన్నతాధికారుల తోడ్పాటుతో రెండు గదుల్లో ఇంటర్నెట్ కనెక్షన్‌తో 17 కంప్యూటర్లను అనధికారికంగా ఏర్పాటు చేసుకున్నారు. వ్యక్తుల సమాచారాన్ని రహస్యంగా, అనధికారికంగా, చట్ట విరుద్ధంగా సేకరించడమే కాక స్వయంగా పర్యవేక్షించినట్లు కచ్చితమైన ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలు విడుదలైన మరుసటి రోజే ఎస్ఐబీ కార్యాలయంలో సీసీ కెమెరాలు బంద్ చేయించి, టెక్నీషియన్ సాయంతో కంప్యూటర్లలోని డేటా, కీలక వివరాలు కాపీ చేసుకుని, హార్డ్ డిస్కులను ధ్వంసం చేసి కాల్చివేశారు. తనపై అనుమానం రాకుండా కొత్త హార్డ్ డిస్కులను ఏర్పాటు చేసినట్లు విచారణలో తేలింది. కాగా, చెప్పినట్లు చేసినందుకు 'అద్భుతమైన పనితీరు' కింద నిరుడు మార్చిలో ప్రణీత్‌కు డీఎస్పీగా పదోన్నతి ఇచ్చారు. దీనిపై ఆయన బ్యాచ్‌మేట్స్, ఉన్నతాధికారులు సైతం ఆశ్చర్యపోయినట్లు తెలిసింది. మరోవైపు ట్యాపింగ్‌లో కొందరు అధికారులకూ పాత్ర ఉన్నట్లు ఆధారాలు లభ్యమయ్యాయి. ప్రణీత్ తర్వాత వీరినీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం మేరకు ఈ కుట్రలో ఎవరి పాత్ర ఎంత..? అనేది దానిపై దర్యాప్తు చేస్తున్నారు. కేసు సంచలనంగా మారుతుండడంతో ప్రణీత్ కు సహకరించిన ఉన్నతాధికారుల్లో గుబులు మొదలైంది.

సీఎం సార్...
మా మొర ఆలకించండి!

» ఆర్ అండ్ బీలో సర్వీస్ రూల్స్ ఖరారు చేయండి
» సీఎం రేవంత్‌కు, మంత్రి కోమటిరెడ్డికి ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్ అంశాన్ని పరిష్కరించాలని ఆ శాఖ ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. గత ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, దాంతో తమకు పదోన్నతులు వచ్చినా అవి తాత్కాలికమే కావడంతో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్థాయి హోదాలోనే పదవీ విరమణ చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఆర్ అండ్ బీ లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్‌ను పరిష్కరిస్తే దాదాపు 300 నుంచి 400 మంది ఉద్యోగులకు పదోన్నతులు కలుగుతాయన్నారు. వాస్తవానికి ఆర్ అండ్ బీ పదోన్నతుల అంశం ఆంధ్రప్రదేశ్ నుంచి రావాల్సిన సీనియారిటీ జాబితాపై ఆధారపడి ఉన్నప్పటికీ సర్వీస్ రూల్స్ తేలితే కిందిస్థాయి పదోన్నతులు ఒక కొలిక్కి వస్తాయని ఉద్యోగులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో సర్వీస్ రూల్స్ పూర్తయ్యాయని, తమ శాఖలోనూ అందుకు సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తయినా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పెండింగ్‌లో ఉండిపోయిందని పలువురు ఉద్యోగులు 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు. కాగా సర్వీస్‌రూల్స్‌ను ఖరారు చేస్తే ఆర్ అండ్ బీలో జరిగిన పునర్వ్యవస్థీకరణతో ఏర్పడిన కొత్త కార్యాలయాలకు సిబ్బంది పూర్తిస్థాయిలో వచ్చే అవకాశం ఉంటుందన్నారు.

తవ్విన కొద్దీ బయటపడుతున్న

అక్రమ పౌరసత్వాలు!

» తాజాగా 125 పెరిగిన సంఖ్య.. 24 మంది అరెస్టు

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): విదేశీయులకు అడ్డదారుల్లో పౌరసత్వం ఇచ్చిన కేసులో సీఐడీ దర్యాప్తును ముమ్మరం చేసింది. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి.. నకిలీ గుర్తింపు, విద్య, ఇతర ధ్రువీకరణ పత్రాలు పొంది.. వాటి ఆధారంగా పాస్‌పోర్టులు పొందిన వారి సంఖ్య తొలుత 95గా గుర్తించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు అనుబంధంగా మరికొన్ని చోట్ల ఎఫ్ఐఆర్‌లు నమోదవుతుండడం.. ఈ ముఠాలకు పశ్చిమబెంగాల్‌లోని ఫేక్ సర్టిఫికెట్ల గ్యాంగ్‌తో లింకులను సీఐడీ నిర్ధారించింది. కొత్తగా మరో 30 మంది ఇలా అక్రమంగా పాస్‌పోర్టులు తీసుకున్నట్లు గుర్తించారు. దీంతో.. నకిలీ పత్రాలతో పౌరసత్వాన్ని పొందిన విదేశీయుల సంఖ్య 125కు చేరింది. చెన్నైకి చెందిన పాస్‌పోర్టు ఏజెంట్ మురళీధరన్ రాధ ఈ కేసులో కీలకంగా వ్యవహరించినట్లు తేల్చారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తే.. ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అభిప్రాయపడుతున్నారు. కాగా.. ఈ కేసులో సీఐడీ ఇప్పటి వరకు 24 మందిని అరెస్టు చేసింది. విదేశాలకు వెళ్లినట్లు గుర్తించిన వ్యక్తుల వివరాలను ఇప్పటికే ఇమిగ్రేషన్, పాస్‌పోర్టు అధికారులు అందజేశామని, వారిని భారత్‌కు రప్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయని సీఐడీ అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు అరెస్టయిన వారిలో హైదరాబాద్‌కు చెందిన ఫేక్‌సర్టిఫికెట్ల తయారీదారుడు అబ్దుల్ సత్తార్, డి.అశోక్‌రావు, మరియప్పన్, మునీందర్, చాంద్‌ఖాన్, హబీబుల్లా జైలులో ఉండగా.. మిగతా వారు బెయిల్‌పై బయటకు వచ్చారు.

ఏపీలో బీజేపీకి 6 ఎంపీ, 10 అసెంబ్లీ సీట్లు

» 144 అసెంబ్లీ, 17 లోక్‌సభ స్థానాల్లో టీడీపీ పోటీ
» 8 గంటలపాటు మూడు పార్టీల నేతల భేటీ

అమరావతి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పొత్తుల్లో ఎవరికి ఎన్ని సీట్లు అనే అంశంపై టీడీపీ, జనసేన, బీజేపీ తుది నిర్ణయానికి వచ్చాయి. సోమవారం టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ ప్రతినిధులుగా కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఎంపీ వైజయంత్ పాండే సుమారు 8 గంటలు చర్చలు జరిపారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఈ భేటీ జరిగింది. అనంతరం... ఏ పార్టీ ఎన్ని సీట్లలో పోటీ చేయనున్నదీ వివరిస్తూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం... తెలుగుదేశం పార్టీ 17 పార్లమెంటు, 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుంది. జనసేన రెండు లోక్‌సభ, 21 అసెంబ్లీ స్థానాల్లో బరిలో దిగనుంది. ఇక... బీజేపీ ఆరు పార్లమెంటు, పది అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. పొత్తుల్లో భాగంగా బీజేపీ, జనసేనకు కలిపి 8 పార్లమెంటు, 30 అసెంబ్లీ స్థానాలను ఇవ్వాలని తొలుత భావించారు. ఇప్పుడు... అసెంబ్లీ స్థానాల సంఖ్య 31కి పెరిగింది. తొలుత జనసేనకు 24 అసెంబ్లీ, మూడు పార్లమెంటు సీట్లు ఇచ్చారు. బీజేపీతో పొత్తు అనంతరం జనసేన ఒక ఎంపీ స్థానాన్ని, 3 అసెంబ్లీ స్థానాలను త్యాగం చేయాల్సి వచ్చింది. టీడీపీ కూడా ఒక అసెంబ్లీ స్థానాన్ని తగ్గించుకోవాల్సి వచ్చింది.

వివేకా హత్య కేసులో శివశంకర్‌రెడ్డికి బెయిల్

» సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ఆంధ్రలో అడుగుపెట్టొద్దు
» రెండు పూచీకత్తులు సమర్పించాలి: తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): సీఎం జగన్మోహన్‌రెడ్డి చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక నిందితుడు (ఏ-5) దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు సోమవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో అధిక శాతం సాక్షులు ఉన్న ఆంధ్ర రాష్ట్రంలోకి సీబీఐ కోర్టు అనుమతి లేకుండా ప్రవేశించరాదని స్పష్టం చేసింది. రూ.2 లక్షల వ్యక్తిగత బాండ్, రెండు పూచీకత్తులు సమర్పించాలని.. ప్రతి సోమవారం హైదరాబాద్ సెంట్రల్ క్రైం స్టేషన్ (సీసీఎస్)లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. పిటిషనర్ సీబీఐ కోర్టులో పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని.. దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ సోమవారం ఆదేశాలిచ్చారు. శివశంకర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను గతేడాది సెప్టెంబర్లో హైదరాబాద్ సీబీఐ కోర్టు కొట్టివేసింది. ఈ హత్య కేసులో 2021 నవంబర్ నుంచి జైల్లో ఉంటున్నానని.. సీబీఐ కోర్టు ఇచ్చిన ఆదేశాలను కొట్టేసి బెయిల్ మంజూరు చేయాలని ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ మేరకు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తే సీబీఐ లేదా సునీతారెడ్డి ఆయన బెయిల్ రద్దుచేయాలని కోరవచ్చంటూ విచారణను ముగించింది.

జేబీబీ పార్టీలో చేరిన కోడికత్తి శ్రీను

» అమలాపురం నుంచి ఎన్నికల బరిలోకి...

విజయవాడ(ఆంధ్రజ్యోతి), ముమ్మిడివరం, మార్చి 11: జనిపల్లి శ్రీనివాసరావు(కోడికత్తి శ్రీను) రాజకీయ రంగప్రవేశం చేశారు. సోమవారం ఆయన జై భీమ్‌రావ్ భారత్ పార్టీలో చేరారు. విజయవాడలోని ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. కాగా, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంక పెదపేటలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజంలో సామాన్యులకు న్యాయం జరిగే వరకు తాను పోరాటం సాగిస్తానని ప్రకటించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా అవి సక్రమంగా అర్హులకు చేరడం లేదన్నారు. అమలాపురం అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు.

మా కుటుంబం త్వరలోనే టీడీపీలోకి: మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), మార్చి 11: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కలయికతో అద్భుతాలు జరుగడం ఖాయమని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లాలో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేసే విధంగా కృషిచేస్తానని తెలిపారు. సోమవారమిక్కడ ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తన కుమారుడు రాఘవరెడ్డితో కలిసి తాను పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

SUPER HIT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15am
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.15pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
ASIAN cine. ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 11.00am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm

నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.15am | ఏషియన్ సినీమాక్స్ - ఆర్.సి.పురం 10.40am
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
INOX జీవీకేవన్ - మదీనాగూడ 10.55am | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ 10.25am | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోల్‌సిటీ, మార్చి 11: గోదావరిఖని పీజీ సెంటర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఎన్‌టీడీసీఎల్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంత్‌నగర్, శ్రీనగర్‌కాలనీలో విద్యుత్‌లైన్ల మీద చెట్ల కొమ్మలను తొలగించడం, మరమ్మతుల కారణంగా ఉదయం 8.30గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి

కోల్‌సిటీటౌన్, మార్చి 11: విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ముందుకు వెళ్తేనే అన్ని రంగాల్లో గుర్తింపు వస్తుందని గోదావరిఖని ఏసీపీ రమేష్ అన్నారు. సోమవారం గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో క్యాబినేట్ ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఎన్‌సీసీ 9వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డానియేల్ లాడ్జమ్, కరస్పాండెంట్ లవ్‌లీజాకబ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

కోల్‌సిటీటౌన్: గోదావరిఖని జవహర్‌నగర్‌కు చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు ఇటీవల కరీంనగర్‌లోని గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ, ఆర్యాణి సకల కళావేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్య సేవ రత్న అవార్డును అందుకున్నాడు.

కాల్వశ్రీరాంపూర్: ఎస్సారెస్పీ సాగునీరు విడుదల చేసి ప్రభుత్వం పంటలను ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు చిలువే రు సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఎండిన పంటలను పరిశీలించారు.

ముత్తారం: మండలంలోని మైదంబండ, సర్వారం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ప్రారంభించారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో దర్శన్‌రావు, మున్సిపల్ కమిషనర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

పెద్దపల్లిటౌన్: మానేరు పరివాహక, ఉపనదులు, హుస్సేన్‌మియా వాగు, చలి వాగు ప్రాంతాల్లో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలతో రైతులకు నష్టం వాటిల్లుతోందని ముత్తారం మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వర్‌రావు పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

అంతర్గాం: ప్రధాని మోదీకి కుటుంబం లేదని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేసిన నేపథ్యంలో మోదీ పరివార్ కార్యక్రమంలో భాగంగా అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్‌లో జడ్పీటీసీ సంధ్యారాణి ప్రజలతో కలిసి ఇది మోదీ ఇల్లు, ఇది మోదీ కుటుంబం అని ప్లకార్డులు చేతబూని ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేశారు.

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ అంబేద్కర్ చౌక్ దగ్గర నేను మోదీ కుటుంబ సభ్యున్నే ప్ల కార్డులతో బీజేపీ నాయకులు ప్రదర్శన చేశారు.

కళ్యాణ్‌నగర్: మోదీకా పరివార్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 46వ డివిజన్ కాకతీయనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్: ప్రతీ విద్యార్థి సమాజ సేవలో ముందుండాలని ఎంఈవో సురేంద్రకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మారేడుగొండలో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో 50 వలంటీర్స్‌తో ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించగా ఎంఈవో సురేంద్రకుమార్, ఎంపీవో సుదర్శన్ ప్రారంభించారు.

సుల్తానాబాద్: ఈ నెల 10న వరంగల్ జిల్లాలో జరిగిన ఎనిమిదో జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి జి హర్షవర్ధన్ కట స్పారింగ్ విభాగంలో బంగారు పతకం అరుణ్, రుషివర్ధన్ కట విభాగంలో బంగారు పతకాలు సాధించారు. వీరిని స్కూల్ డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.

ధర్మారం: గృహజ్యోతి పథకంలో భాగంగా ధర్మారం మండలం నర్సింగాపూర్‌లో విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లును విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం అందజేశారు.

కోల్‌సిటీటౌన్: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమితులైన వడ్డేపల్లి రాంచందర్‌ను గోదావరిఖని మార్కండేయకాలనీలోని స్వర్ణభారతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బొంకూరి మధు, మైసరాజేష్, కె లక్ష్మణ్, మంతెన లింగయ్య సన్మానించారు.

పాలకుర్తి: మండలంలోని బోడగుట్టపల్లి, శాలపల్లి, బీసీ కాలనీ, కొత్తపల్లి గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత, శివరాత్రి పర్వదినానికి ఉన్న ప్రత్యేకతను వివరిస్తూ త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవాసమితి, జ్ఞానవేదిక సభ్యులు ప్రచారం నిర్వహించారు.

వాహనముల వేలం ప్రకటన

స్థలం: సీతారాంపల్లి యార్డ్, జి. మంచిర్యాల

NO	VEHICLE NO	MAKE DESCRIPTION	MODEL
వాహనముల వేలం ప్రకటన నిజామాబాద్			
1	TS02UA4445	TATA LPT 3118 CUMMINS FBT	2014
వాహనముల వేలం ప్రకటన మంచిర్యాల			
1	TS11UC8246	TATA INTRA V10	2021
2	TS02UA5770	MAHINDRA BOLERO CAMPER	2015
3	TS22H5405	TAVERA DIESEL 6 SEATER	2011

సంప్ర: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మేడిపల్లి సెంటర్, NTPC, గోదావరిఖని. ఫోన్:08728-272737

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

I, REDDY KARRA VENUGOPAL S/O. SATYANARAYANA REDDY, R/O. H.NO. 8-25/6, SRIRAMULAPALLY, KODIMIAL, JAGITYAL. HAVE CHANGED MY NAME AS "KARRA VENUGOPAL REDDY" S/O. SATYANARAYANA REDDY.

AJK-15067

సేల్స్ గర్ల్స్ కావలెను

మా షాపులో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్ర : న్యూ స్టార్ గార్మెంట్స్, అస్లామి సిటీ సెంటర్, రాజీవ్ చౌక్, కరీంనగర్. సెల్ : 95150 80148

AJK-185666

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 99854 10640

జగిత్యాల :- సెల్: 99854 11262

మెట్‌పల్లి :- సెల్: 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

రెండేళ్లుగా పేగులు బయటే..

- నరకం అనుభవిస్తున్న మహిళ - పొట్టలో కాటన్ పెట్టి కుట్టు వేసిన ఓ వైద్యుడు - పేగును కత్తిరించిన మరో వైద్యుడు

- వైద్యుల తప్పిదంతో క్షీణించిన ఆరోగ్యం

కూలి పని చేస్తేగానీ పూట గడవని కుటుంబం అది. ఓ మహిళ కడుపునొప్పి ఉందని వెళితే వైద్యుడు ఆపరేషన్ చేసి పొట్టలోనే కాటన్ మర్చిపోయాడు. కడుపునొప్పి తగ్గడంలేదని మరో వైద్యుడి వద్దకు వెళితే అతడు పేగులోని కొంతభాగాన్ని కట్ చేశాడు. అనంతరం హైదరాబాద్‌లోని మరో ఆస్పత్రికి పంపారు. అక్కడి వైద్యులు పాడైన పేగులోని కొంత భాగాన్ని తొలగించారు. అనంతరం రెండు పేగులు బయటపెట్టి కుట్లు వేశారు. కొద్దిరోజుల తర్వాత మరో ఆపరేషన్ నిర్వహిస్తామని ఇంటికి పంపారు. రెండేళ్ల నుంచి ఆ మహిళ పేగులను బయటనే ఉంచుకొని నరకాన్ని అనుభవిస్తోంది. ఓదెల మండలంలోని కొలనూర్‌కు చెందిన జెట్టి రాజేశ్వరి దీన గాథ ఇది.

- ఓదెల

ఓదెల మండలంలోని కొలనూర్‌కు చెందిన జెట్టి రాజేశ్వరి 2021లో కడుపునొప్పి ఉందని పెద్దపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లింది. ఇక్కడ వైద్య పరీక్షలు చేసి గర్భసంచి వాపు ఉందని నిర్ధారించారు. అనంతరం ఇక్కడ సౌకర్యం లేదని మరో హాస్పిటల్‌కు వెళ్లమని సలహా ఇచ్చాడు. దీంతో 2022లో మంచిర్యాలలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లారు. రూ. 50 వేలు చెల్లించి ఆసుపత్రిలో అడ్మిట్ అయింది. అనంతరం ఆపరేషన్ చేస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. చీకట్లోనే ఆపరేషన్ పూర్తి చేశారు. కడుపులో పొరపాటున కాటన్ పెట్టి కుట్టు వేసి ఇంటికి పంపించారు. అనంతరం మహిళకు జ్వరం, తలనొప్పి, మోషన్ తీవ్రం కావడంతో కరీంనగర్‌లోని మరో ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోగా కడుపులో కాటన్ ఉన్నట్లు డాక్టర్ గుర్తించాడు. దీంతో ఇక్కడ మరో ఆపరేషన్ నిర్వహించారు. పొరపాటున కడుపులోని పేగులోని కొంత భాగాన్ని కట్ చేశారు. ఆరోగ్యం నయం కాకపోవడంతో హైదరాబాద్ నిమ్స్‌కు వెళ్లమని ఆ వైద్యుడు సలహా ఇచ్చాడు. ఇక ఏమి చేయలేని నిస్సహాయత స్థితిలో బాధితురాలు హైదరాబాద్‌కు వెళ్లి నిమ్స్‌లో అడ్మిట్ అయింది. మళ్లీ ఇక్కడ మరో ఆపరేషన్ చేసి ఇంతకు ముందు కట్ చేసిన పేగులో పాడైన కొంత భాగాన్ని తొలగించి, నెలపాటు అక్కడే చికిత్స నిర్వహించారు. అనంతరం రెండు పేగులు బయటపెట్టి కుట్లు వేశారు.

కొద్దిరోజుల తర్వాత మరో ఆపరేషన్ చేయాల్సి ఉందని, అప్పటివరకు మందులు వాడాలని వైద్యులు తెలపారు. అప్పటి నుంచి ఎలాంటి చికిత్స నిర్వహించకపోవడంతో రెండేళ్ల పాటు పేగులు బయటనే ఉంచుకొని ఆ మహిళ నరకాన్ని అనుభవిస్తోంది. కరీంనగర్, మంచిర్యాల డాక్టర్లు చేసిన తప్పిదంవల్ల రాజేశ్వరి రోజు రోజుకు ఆరోగ్యం క్షీణించి ప్రస్తుతం మంచం పట్టింది.



పేగులు బయట పెట్టుకుని ఉన్న రాజేశ్వరి



● నన్ను కాపాడండి

- జెట్టి రాజేశ్వరి, బాధితురాలు, కొలనూర్

నాకు మూడు ఆపరేషన్లు చేసినా ఆరోగ్యం బాగుపడలేదు. రోజురోజుకు ఆరోగ్యం క్షీణిస్తోంది. రెండేళ్లుగా పేగులు బయట పెట్టుకొని వైద్య చికిత్సల కోసం తిరుగుతున్న. ఇప్పటి వరకు అప్పులు చేసి ఖర్చు పెట్టినం. వైద్యం కోసం ఖర్చు పెట్టే స్థోమత లేదు. ప్రభుత్వం ఆదుకొని నన్ను బతికించాలే.

'ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం'

గోదావరిఖని, మార్చి 11: ప్రజలకు అమలు కాని హామీలను ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆరోపించారు. సోమవారం గోదావరిఖని చౌరస్తాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై, మాజీ సీఎం కేసీఆర్‌పై, తెలంగాణ ప్రజలపై రేవంత్‌రెడ్డి అక్కస్సు వెళ్లగక్కుతున్నారని, తుపాకి రాముడి మాటలు మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్ నేతృత్వంలో యువకులకు ఉద్యోగాలు, ఉపాధినిచ్చిందని, ఎన్నో నోటిఫికేషన్ల ద్వారా ఖాళీలను పూరించామన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే మంజూరైన నిధులతోనే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ శంకుస్థాపనలు చేస్తున్నారన్నారు. ఏసీడీపీ, డీఎంఎఫ్‌టీ నిధులను తీసుకువచ్చి తాను రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని, కానీ కాంగ్రెస్ నాయకులు వక్రభాష్యం మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లో జరిగే కేసీఆర్ కదనభేరి సభకు రామగుండం నియోజకవర్గం నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కార్పొరేటర్లు పెంట రాజేష్, ముదాం శ్రీనివాస్, నాయకులు కౌశిక హరి, తోడేటి శంకర్‌గౌడ్, నడిపెల్లి మురళీధర్‌రావు, గోపు ఐలయ్యయాదవ్ పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

యైటింక్లయన్‌కాలనీ, మార్చి 11: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్జీ-2 సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సీఈఆర్ క్లబ్‌లో మహిళలు ఆటలపోటీలను నిర్వహించారు. ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు మాలతీ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఆటల పోటీల్లో సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు చెందిన మహిళలు, స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డీవైపీఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి, సేవా కోఆర్డినేటర్ దేవారెడ్డి, మహిళలు పాల్గొన్నారు. కాగా మహిళా దినోత్సవ నిర్వహణపై సేవా అధ్యక్షురాలు మాలతీ సూర్యనారాయణ సేవా సమితి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని, మహిళా దినోత్సవం విజయవంతం అయ్యేలా శ్రద్ధ వహించాలని సూచించారు.

సింగరేణి స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



విద్యార్థినులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

యైటింక్లయన్‌కాలనీ, మార్చి 11: సెక్టార్-3 సింగరేణి స్కూల్ విద్యార్థులకు సింగరేణి వైద్య విభాగం ఆధ్వర్యంలో వైద్య నిర్ధారణ పరీక్షలు సోమవారం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు రక్త, కంటి, పరీక్ష, ఎత్తుకు తగ్గ బరువు, రక్త పరిమాణం వంటి పరీక్షలను నిర్వహించారు. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ముందుగా గుర్తించి, దానికి అనుగుణంగా వైద్యం అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, వైద్యులు డా. పద్మ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామకోటి, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం కేసులో

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు నోటీసులు



పోలీస్ స్టేషన్ ఆవరణలో మాజీ ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

జ్యోతినగర్, మార్చి 11: సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన కేసులో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఇద్దరు కార్పొరేటర్లతోపాటు మొత్తం 15 మంది బీఆర్ఎస్ నాయకులకు సోమవారం ఎన్టీపీసీ పోలీసులు సీఆర్‌పీసీ 41ఎ కింద నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చందర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6న ఎన్టీపీసీలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మెరుగు లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎన్టీపీసీ పోలీసులు 15 మందిపై కేసు నమోదు చేశారు. సోమవారం ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు ఈదునూరి శంకర్, ఈదునూరి పర్వతాలు, పెగడపల్లి నారాయణ, గఫూర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, బుల్లెట్ శ్రీను, జావెద్ పాషా, బాషంపల్లి శ్రీనివాస్, మూల విజయారెడ్డి, శివకుమార్, శ్రావణ్‌లకు పోలీసులు నోటీసులు అందజేశారు.

ఉమ్మడి జిల్లా

వాలీబాల్ పోటీల విజేత కరీంనగర్ జట్టు

సుల్తానాబాద్, మార్చి 11: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో కరీంనగర్ ఎస్ ఆర్ఆర్‌జట్టు విజేతగా నిలిచింది. వీరికి నిర్వాహకులు పదివేల నగదు బహుమతితో పాటు మెమొంటోలను ప్రదానం చేశారు. ముప్పై జట్లు పోటీలో పాల్గొనగా ఫైనల్స్‌కు కరీంగనర్, కథలాపూర్ మండలం బట్టుపల్లి జట్లు తలపడ్డాయి.

ద్వితీయ బహుమతి కింత బట్టు పల్లి జట్టుకు ఐదు వేల నగదు, మెమొంటో, మూడవ బహుమతికి గర్రెపల్లి జట్టు ఎంపిక కాగా వారికి మూడు వేల నగదు, మెమొంటో, నాలుగవ స్థానంలో కాటారం మండలం అంబర్‌పూర్ జట్టు ఎంపిక కాగా వారికి రెండు వేల నగదు మెమొంటో అందజేశారు. బహుమతి ప్రదానోత్సవంలో పోటీల నిర్వాహకులు జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు కన్న రమేష్, పెద్దపల్లి తహసిల్దార్ జెట్టి తిరుపతి, డాక్టర్ పవన్, జానీ, చక్రదర్, వెంకట్ రెడ్డి, కుందేళ్ల శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, లక్ష్మారెడ్డి, బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ ప్రజలు, అధికారులు

కోల్‌సిటీ, మార్చి 11: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ప్రభుత్వ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జిల్లా రిసోర్స్ పర్సన్ రామకృష్ణ అన్నారు. సోమవారం 14వ డివిజన్ లక్ష్మీనగర్ కమ్యూనిటీ భవన్‌లో మాజీ కార్పొరేటర్ కందుల స్వరూపసతీష్ ఆధ్వర్యంలో సూక్ష్మ వ్యాపార రుణాలపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం ఉద్దేశాలను మహిళలకు వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి కుటీర పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేస్తామని తెలిపారు.

సీఈవో పారిజాతం మాట్లాడుతూ రుణాలు పొందిన మహిళలు ప్రభుత్వం అందించే పిండి మరలు, మసాల మరలు మంజూరు చేస్తారని, ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా తమ కాళ్లపై నిలబడాలని ఆమె పిలుపునిచ్చారు. కందుల స్వరూపసతీష్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం మహిళలకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్నమహేష్, డీఆర్పీ ఆకాష్, మేనేజర్ తేజ, నాగరాజు, వెంకటేష్, దబ్బెట మల్లేష్, సాయినాథ్, కొమురయ్య, కన్నూరి శంకర్, ఆముదాల శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి కల్చరల్, మార్చి 11: ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ బీటెక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ట్రినిటీ ఇంజనీరింగ్ విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. ఆదివారం ప్రకటించిన బీటెక్ ఫలితాలలో పెద్దపల్లి ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు జిల్లా మొదటి ర్యాంకులు సాధించి మరోసారి పెద్దపల్లి ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో నిలపారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగంలో ఫయాజ్ 93 శాతం, తబసుం సుల్తానా 89 శాతం, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో నికిత 90 శాతం, దీప్తి 89.5 శాతం, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో శ్రీ వర్షిని 87.7 శాతం, శ్రీ సహస్ర 86.6 శాతం, మరియు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో భవాని 70.5 శాతం సాధించి అగ్రస్థానంలో నిలిచారు. అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల, ప్రిన్సిపాల్ మణి గణేషన్, అశోక్‌కుమార్ సురేష్, పద్మిని, ఆంజనేయులు, రిజ్వాన, అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో భద్రతా వ్యవస్థ భేష్

డైరెక్టర్ ఫ్యాక్టరీస్ బి రాజగోపాల్‌రావు

జ్యోతినగర్, మార్చి 11 : రామగుండం, తెలంగాణ ఎన్టీపీసీ ప్రాజెక్టుల్లో భద్రతా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాజగోపాల్‌రావు అన్నారు. 53వ నేషనల్ సేఫ్టీ డేను పురస్కరించుకొని సోమవారం ఎన్టీపీసీలో నిర్వహించిన భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజగోపాల్‌రావు హాజరయ్యారు. ఏ పరిశ్రమైనా సమగ్రాభివృద్ధి చెందాలంటే సేఫ్టీ వ్యవస్థ పటిష్టంగా ఉండాలన్నారు. భద్రత విషయంలో యాజమాన్యాలు అశ్రద్ధ చేయవద్దన్నారు. ప్రతి ఉద్యోగి, అధికారి, కార్మికుడు సేఫ్టీ విషయంలో ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతా వారోత్సవాల సందర్భంగా ఎన్టీపీసీ ఉద్యోగులు, అధికారులు, విద్యార్థులు, గృహిణులు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి డ్రాయింగ్, వ్యాస రచన, క్విజ్ పోటీలను నిర్వహించారు.

డ్రాయింగ్ పోటీలో ఎన్టీపీసీ పరిధిలోని పాఠశాలలకు చెందిన రెండువేలకుపైగా విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల విజేతలకు డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాల్‌రావు బహుమతులు అందజేశారు. అలాగే ఎన్టీపీసీ సిబ్బందితో సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వై.గంగాధర్, రామగుండం, తెలంగాణ ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజగోపాల్‌రావు

కాంగ్రెస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్



దేవకరుణకు పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కళ్యాణ్‌నగర్, మార్చి 11: మాజీ కౌన్సిలర్ ఆరె దేవకరుణ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి దేవకరుణను ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, తిప్పారపు శ్రీనివాస్, ఫజల్‌బేగ్, గుండేటి రాజేష్, ఉమారాణి, కుడిదల శివ, రాజిరెడ్డి, పవన్, అబ్బు పాల్గొన్నారు.

సదాశయ ఫౌండేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

కోల్‌సిటీటౌన్, మార్చి 11: సదాశయ ఫౌండేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నికయ్యింది. సోమవారం గోదావరిఖని శారదానగర్‌లో సదాశయ ఫౌండేషన్ ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రావణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడిగా ఏ రాజమౌళి, గౌరవ అధ్యక్షులుగా ఎల్.చంద్రమౌళి, మహిళా అధ్యక్షురాలిగా వి.కవిత, ప్రధానకార్యదర్శిగా ఎల్ రాజమౌళి, ఉపాధ్యక్షుడిగా ఎస్.ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా సీహెచ్ యోగేష్, సభ్యుడిగా జి.సమ్మిరెడ్డి, సలహాదారులుగా నల్లవెల్లి శంకర్, దేవి లక్ష్మీనర్సయ్య, వైద్య సలహాదారులుగా డాక్టర్ సందీప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేతన బకాయిలు చెల్లించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్మికులు

పెద్దపల్లిటౌన్, మార్చి 11: గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, డీపీఓ ఆశలతకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు 3 నుంచి 5 నెలల వరకు బకాయిలు ఉన్నాయన్నారు. ఈ సమస్యపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క గారిని, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలను, మండల స్థాయి అధికారులను కలిసి వినతి పత్రాలు ఇచ్చిన పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా బకాయి వేతనాలు వారం రోజుల్లో చెల్లించాలని, లేకుంటే జిల్లా వ్యాప్తంగా మెరుపు సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి, కాజా, వివిధ మండలాల నాయకులు లచ్చయ్య, నరేష్, శ్రీనివాస్, అశోక్, నాగయ్య, లక్ష్మణ్, నరసయ్య, రామస్వామి, రాజయ్య, భాస్కర్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు

జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి

పెద్దపల్లి కల్చరల్, మార్చి 11: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు నూతన భవనం కట్టించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అర్ల సందీప్ మాట్లాడుతూ కళాశాల బిల్డింగ్ శిథిలావస్థకు రావడం వల్ల 9 సంవత్సరాల క్రితమే ఆర్ అండ్‌బీ డీఈ బిల్డింగ్ శిథిలావస్థకు చేరిందని డిస్మెంటల్ చేయాలని తెలిపారన్నారు. వెంటనే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యల దృష్ట్యా వెంటనే కళాశాలకు నూతన భవనం కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీపెల్లి రవిందర్, రాజు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

రామగిరి, మార్చి 12: పల్లెల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ ఆరెల్లి దేవక్క అన్నారు. సోమవారం మండలంలోని లొంకకేసారంలో రూ.28 లక్షలతో చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ భూమి పూజ చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా పల్లెల్లో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు కూడా పూర్తి కాకుండానే మంథని నియోజకవర్గంలోని పల్లె అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎండీ మంజూర్, ఎంపీటీసీ కొట్టే సందీప్, నాయకులు వీరవేని శ్రీనివాస్, ఎండీ ఆలీం, సదానందం, రామ్మూర్తి, శంకరయ్య, కొమురయ్య, శ్రీధర్, చంద్రయ్య, సతీష్, రమేశ్, సది, అంజి, సంపత్ పాల్గొన్నారు.

కుష్టు నివారణపై అవగాహన కల్పించాలి

కమాన్‌పూర్, మార్చి11: కుష్టు వ్యాధి నివారణపై అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో కుష్టు నివారణపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈనెల 11వ తేదీ వరకు 24వ తేదీ వరకు కుష్టి రోగ నివారణపై అవగాహన కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్పిటల్ ఏఎన్ఎం మేహామాల, ఇజాజ్, మచ్చగిరి రాము తదితరులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



మాట్లాడుతున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్

పెద్దపల్లి రూరల్ , మార్చి 11: మహిళలు స్వయం ఉపాధి తో ఆర్థికంగా ఎదగాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండల జాగృతి సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవిందర్ హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహన కలిగి ఉండాలని కుటుంబ ఆర్థిక అభివృద్ధికి మహిళల పాత్ర కీలకమన్నారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాల ద్వారా స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వయం ఉపాధి కొరకై అనేక రకాలు పథకాలు ప్రవేశపెడుతున్నాయని, వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, డీపీఎం తిరుపతి, ఏపీఎం సంపత్, సీసీలు, వీవో అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ కార్మికుల నిరసన

జ్యోతినగర్, మార్చి 11: రామగుండం ఎన్టీపీసీ సీహెచ్‌పి ప్యాకేజీ 4 షిఫ్ట్ ఆపరేషన్ విభాగంలో పనిచేస్తున్న 80మంది కాంట్రాక్టు కార్మికులకు కాంట్రాక్టరు మూడు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో ప్రాజెక్టులో నిరసన వ్యక్తం చేశారు. సూర్యతేజ అనే కాంట్రాక్టర్ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదని, అలవెన్సుల్లో కోత విధించాడని కార్మికులు ఆరోపించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు టి.శ్రీనివాస్, చిలుక శంకర్, ఆర్.లక్ష్మణ్, ఇజ్జగిరి భూమయ్య, సత్యం, రాజమల్లయ్య, గీట్ల లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.